నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
గురువారం 5 డిసెంబరు 2024
పేజీలు 8



8 లో...

## కోలాహలంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు

తూర్పునాయుడుపాలెం నివాసంలో సందడి వాతావరణం

శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కూటమి నేతలు, అధికారులు



## రోటరీ ఆధ్వర్యంలో ఘంటసాల జయంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ అఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నేపద్య గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరావు 102 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని మునిసిపల్ ఆఫీస్ వద్ద గల ఘంటసాల విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ ఘంటసాల అమర గాయకుడని, ఆయన సినీ గీతాలే కాకుండా అయన వ్యాఖ్యానంతో పాడి ఆలపించిన భగవద్గీత తెలుగు వారి ప్రతీ ఇంట్లో ప్రతి రోజు మనం వింటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాక రరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షు లు సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం



అద్దంకి, మేజర్‌న్యూస్: ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి తెలిపారు.మండలంలోని నాగులపాడు, వేలమూ రిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లా డుతూ కూరగాయలు సాగు చేసిన రైతులకు ఎకరాకు 8 వేలు, పూలు సాగు చేసిన రైతులకు ఎకరాకు 6200 రూపాయలు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలి పారు. మినీ ట్రాక్టర్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్ ,తైవాన్ స్ప్రేయర్ లు రాయితీ పై అందిస్తున్నట్లు తెలి పారు. కోల్డ్ రూంలు, ప్యాక్ హౌస్ లకు రాయితీ అంది స్తున్నట్లు తెలిపారు. శనగకు ఎకరాకు 84 రూపాయలు, మొక్కజొన్నకు 105 రూపాయలు, వరి కి 126 రూపా యలు చెల్లించాలని తెలిపారు. అన్ని పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామవ్యవసాయ సహాయకులు అనూష, తదితరులు పాల్గొన్నారు.

## దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాలలో బుధవారం బీఎస్పీ, సిసిసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఎస్వీ యూనవర్సిటీ తిరుపతిలో జరిగిన దళిత ప్రొపెసర్ చెంచయ్యపై భజరంగ్ దళ్ ఆర్ఎస్ఎస్ బిజెపి గూండాలు జరిపిన దాడిని ఖండిస్తూ ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జగన్మోహనరావు, కాటి మార్క్, దుడ్డు భాస్కరరావు, రవికుమార్, రమణ, జిలానీ పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్యకు నివాళి



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొం డయ్య యాదవ్ ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా చీరాల ఎంజీసీ మార్కెట్ వద్ద గల కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహానికి బుధ వారం టీడీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గజవల్లి శీను, కౌన్సిలర్లు ఉల్లిపాయల సుబ్బయ్య, గుంటూరు మాధవరావు మల్లి కృష్ణ, ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘం ఎన్నికలు వాయిదా



- 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు
- రేషన్ బియ్యం అమ్ముకుంటే కార్డు రద్దు
- పాత్రికేయుల సమావేశంలో తహసీల్దార్ చిరంజీవి

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం తాహసిల్దార్ చిరంజీవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ చిరంజీవి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జరగవలసినటువంటి నీటి సంఘం ఎన్నికలను తుఫాను, అధిక వర్ష ప్రభావం దృష్ట్యా వాయిదా వేయడం జరిగిందని, ప్రభుత్వము మరలా తేదీ ప్రకటించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వము ఈనెల 6వ తేదీ నుండి వచ్చేనెల 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. రైతులు, పొలాలకు సంబంధించినటువంటి ప్రతి ఒక్కరూ మీ సమస్యలను రెవిన్యూ సదస్సులో రాతపూర్వకంగా వ్రాసి అర్జీ సమర్పించాలని తెలియజేశారు. ఆరవ తేదీన మండలంలోని నాగులవరం గ్రామం నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే మండలంలో రేషన్ కార్డు కలిగి ఉన్నటువంటి లబ్ధిదారులు ఇకనుండి రేషన్ తీసుకోకుండా, రేషన్ బియ్యాన్ని అమ్ముకున్నట్లయితే రేషన్ కార్డు తొలగించడం జరుగుతుందని తాహసిల్దార్ పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.

## 6 నుంచి రెవెన్యూ సదస్సులు



టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈనెల 6 నుండి 2025 జనవరి 4 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులను విజయవంతం చేయాలని మండల తహసిల్దార్ ఆంజనేయులు రెవిన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం మండల రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులలో ఆయా గ్రామాల పరిధిలో గల భూ హక్కు కలిగి ఉన్న వ్యక్తుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించుటకు కృషి చేయాలని తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో వ్యక్తుల దగ్గర ఉన్న ఆధారాలను తీసుకొని రికార్డులు పరిశీలించి రెవిన్యూ సమస్యలను వ్యక్తులకు న్యాయం చేయాలని తహసిల్దార్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జక్కంపూడి శ్రీనాథ్, మండలంలోని విఆర్వోలు, తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, మండలంలోని సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రా మమైన వేమూరులో బుధవారం ఘనంగా నిర్వహిం చారు. మెయిన్ రోడ్డు నందలి రోశయ్య విగ్రహానికి పూలమాల లువేసి నివాళులర్పించారు.అనంతరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉన్నటువంటి రోశయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కొణిజెటి రోశయ్య చేసిన సేవలను మననం చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొలిశెట్టి ప్రభాకర రావు, దాసరి ముత్తయ్య,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోగంటి లవకుమార్,దున్న మేరేష్ బాబు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మూరి కిషోర్,రోశయ్య అభిమాని కొల్లిపర శ్రీరామ్మూర్తి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కల్వ మధుసూదన రావు,నంబూరు గాంధీ,కులి పాకుల శివశంకర్,గోనుగుంట్ల మురళి అత్తోట శీను,కొమ్మూ రు సాయి, నంబూరు శంకర్,మణి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్, సైన్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనము1973-76 వ సంవత్సరము బీ.కాం విద్యార్థుల మూడవ సమావేశం స్థానిక హెటల్ గౌతమ్ నందు నిర్వహించారు. ఆనాడు విద్య నేర్పిన అధ్యాపకులు వి.వెంకటసుబ్బారావు, కొంపల్లి శేష తల్ప సాయి వేదిక పైకి ఆహ్వానించి సభకు వి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు బుధవారం ఈ సమావేశంలో పాల్గొన్నారు. నూనూగు మీసాలతో బ్రహ్మచారులుగా కాలేజీని వదిలి తాత లుగా మనమందరం కలవటం దాహమని ఒకరినొకరు ఆత్మీ యంగా పలకరించుకున్నారు. ఆనందంగా గత స్మృతులను నెమరు వేసుకుంటూ కుటుంబంతో సహా ఆనందంగా గడిపారు.చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరిం చారు.48 సంవత్సరముల క్రితం విడిపోయి వివిధ వృత్తు లను చేపట్టి పదవి విరమణ పొందిన వారందరూ తమ వయసును మరిచిపోయి, బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు వెళ్లి గత స్మృతులను గుర్తు చేసుకుంటూ తాము చదువుకున్న గదులలో ఆనందంగా గడిపారు. భుజగేం ద్రమౌళి,శ్రీహరి,రాఘవరావు, ఎస్. బి. మౌళి,మనోహర్, ఆం జనేయ వరప్రసాద్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్మయ కృష్ణదాసు అక్రమ అరెస్టుకు నిరసనగా ర్యాలీ



రేపల్లే, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్ హిందువుల పై జరుగుతున్న దాడి ఇస్కాన్ గురువు చినయ్య కృష్ణ దాసు అక్రమ అరెస్టుకు నిరసనగా రేపల్లె పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ఊరేగింపుగా పురవీధులలో హిందూ ధర్మ పరిరక్షణ, ఆర్ఎస్ఎస్, బిజెపి, నాయకులు పట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించండి అంటూ ప్లే కార్డులు పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ రేపల్లె పట్టణంలోని బస్టాండ్, మున్సిపల్ ఆఫీస్ నెహ్రూ సెంటర్ ప్రకాశం రోడ్డు మీదగా రింగ్ రోడ్డు వరకు, అక్కడినుండి రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బాపట్ల జిల్లా ఎన్నికల కమిటీ కన్వీనర్ రాంపల్లి జగన్నాథ శాస్త్రి, పట్టణ అధ్యక్షులు అన్నం సాయి వరప్రసాద్, మోర్ల కృష్ణ ప్రసాద్, బిజెపి ఎస్సీ మోర్చా బాపట్ల జిల్లా కన్వీనర్ బేతపూడి వెంకటేశ్వరరావు, బిజెపి నాయకులు పిన్ని సాంబశివరావు, బండారు రమేష్, వీరాంజనేయులు, రామరాజు, కె వరప్రసాద్,వి వెంకటేశ్వరరావు, సుగ్గల సుందరయ్య, భీమేశ్వర స్వామి, కోట లక్ష్మీ సత్యనారాయణ, కిషోర్ బాబు, నాగ లీల, సుగుణ, సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా విభాగ్ ప్రముఖ జంజనం హేమ శంకర్రావు, జె నాగేంద్రం, రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక యశ్వంత్ జూనియర్ కళాశాల, ఆల్ఫా, బాయ్స్ హైస్కూల్‌లో మంగళవారం సీఐ మల్లికార్జున, ఎస్సై రవీంద్రారెడ్డి ఆధ్వర్య ంలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవ గాహన కల్పించారు. ఇక విద్యార్థినీలకు బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై వివరించి అప్రమత్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. మీ తల్లిదండ్రులకు మేము ఇచ్చిన సూచనలు, సలహాలు వివరించి వారు సైబర్ నేరాల బారిన పడకుండా చూడాలని సీఐ మల్లికార్జున, ఎస్సై రవీంద్రారెడ్డి విద్యార్థులకు తెలిపారు.

## పంట నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: పంట నష్టం కలగకుండా రైతులు చర్యలు చేపట్టాల ని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షు లు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని హుస్సేన్ పురం, మొగల్లూరు, గోకులం, మల్లం రాజు పల్లి గ్రామాల్లో పెంగల్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పచ్చి శనగ, వరి, మినుము, అలసంద, బొబ్బర్లు ఒంటి పంటలు వేసిన రైతుల పొలాలు ను వ్యవసాయ సంచాలకులు ఈవి రమ ణ పరిశీలించి రైతులకు పంట నష్టం కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు లు, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, మరపగుంట్ల పార్టీ అధ్య క్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పలు వురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే పరీక్షల పరిశీలన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలో జాతీయ సాధన సర్వేలో భాగంగా మండలంలోని 2 పరీక్ష కేంద్రాలలో పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ జాతీయ స్థాయి సామర్థ్యాల అంచనా పరీక్షలను నిర్వహించారు. ఏపి మోడల్ స్కూల్‌లోని పరీక్షా కేంద్రంను యంఈఓ 2 యం.కొండలరావు, రవీం ద్ర ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్ర ంను ఎంఈఓ-1 బి.మస్తాన్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భ ంగా ఆయా కేంద్రాలలో పరీక్షకు హాజరై న విద్యార్థుల సంఖ్య, సౌకర్యాలను పరి శీలించారు. పరీక్షల నిర్వహణపై పరిశీల కులకు సూచనలు చేశారు. ఈ పరీక్షల ద్వారా జాతీయ స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయనున్నట్లు, సమగ్ర జ్ఞానాభివృద్ధిలో సామర్థ్యాల అం చనాలను సమీక్షించనున్నట్లు తెలిపారు.

## రెవెన్యూ గ్రామ సభలను సద్వినియోగం చేసుకోండి: తాసిల్దార్

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు గ్రామాలలో ఈనెల 10వ తేదీ నుండి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ పి. సింగారావు తెలిపారు. ఈ సభలు జనవరి మూడో తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆయన రెవిన్యూ గ్రామ సభల షెడ్యూల్ను విడుదల చేశారు. ఈ నెల 10వ తేదీన ముప్పవరం, 11వ తేదీన కొండ మంజు లూరు, 12వ తేదీన రామకూరు, 13వ తేదీన బైటమంజులూరు, 17వ తేదీన బూదవాడ, 18వ తేదీన కొండమూరు, 19వ తేదీన పంగులూరు, 20వ తేదీన తూర్పు తక్కెళ్ళపాడు, 21వ తేదీన నూజిల్లపల్లి, 24వ తేదీన రేణింగవరం, 26వ తేదీన కస్యాపురం,27వ తేదీన అలవలపాడు, 28వ తేదీన కోటపాడు,31వ తేదీన తూర్పు కొప్పెరపాడు, జనవరి మూడో తేదీన చందలూరు గ్రామంలో గ్రామ సభలు నిర్వహిస్తామని చెప్పారు. రైతులు, ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని సమస్యలను రెవెన్యూ గ్రామ సభకు తీసుకురావాలని ఆయన కోరారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి కొండపి నియోజకవర్గ అభివృద్ధి, మారిటైం బోర్డు అభివృద్ధి పనులపై చర్చించిన మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య.

## పంగులూరులో నైట్ బ్లడ్ సర్వే



పంగులూరు, మేజర్ న్యూస్: పంగులూరులో నైట్ బ్లడ్ సర్వే నిర్వహిస్తున్నట్లు పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ హరిబాబు తెలిపారు. బోదకాలు సంబంధిత వ్యాధులకు చెందిన సర్వేను రాత్రి సమయాల్లో చేయమని జిల్లా వైద్యాధికారి సూచనలు మేరకు చేస్తున్నామని, మైక్రో ఫైల్ ఏరియా సర్వే రాండంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఎందుకు సంబంధించి మండలంలోని పంగులూరు, కొండమూరు గ్రామాల్లో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించి రక్త నమూనాలు సేకరిస్తున్నామని, ఆ రక్తంలో ఏదైనా వ్యాధులకు సంబంధించి బయటపడితే అందుకు సంబంధించిన మందులను ఆ వ్యక్తులకు వాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు పావని ,బిందు, ఏఎన్ఎం ఎస్తేరు రాణి, ఆశలు లక్ష్మీరాజ్యం సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు

# జాగ్రత్తగా వాహనాలను నడపండి: ఎస్పీ





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఒంగోలు నగరంలోని మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, సరైన నెంబర్ ప్లేట్స్ డాక్యుమెంట్స్ లేని, మాడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న బైక్‌లపై ప్రయాణిస్తూ పట్టుబడ్డ యువకులకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నియమాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో తరచూ ఎక్కడో ఓ చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని వాహనదారులు గాయాల బారిన, మరికొందరు మృత్యువాత పడుతున్నారని, వారిలో యువకులు, మైనర్లే ఉన్నారని తెలియజేశారు. ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్థాల, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇతర కాగితాలు లేకుండా వాహనాలు నడిపేతే కలిగే ఇబ్బందులు, ప్రమాదాలు జరిగి ఆ ప్రమాదాల్లో గాయపడి, మృతి చెందిన వారి కుటుంబాలు ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో యువకులకు క్లుప్తంగా వివరించారు. సురక్షిత ప్రయాణం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంకేతాలు, వాహనం ఎలా నడపాలి, స్పీడ్ లిమిట్, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను అర్థమయ్యేలా అవగాహన కల్పించారు. అలాగే వారి బంధువులు, స్నేహితులకు సైబర్ మోసాల గురించి తెలియజేయాలన్నారు. విద్యార్థులు, యువత మందు, మాదకద్రవ్యాలు వారి దరి చేరనీయరాదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని చక్కగా చదువుకోవాలని, వారికీ నచ్చిన రంగంలో రాణిస్తూ బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఆర్ ఎస్సైలు అస్లామ్, మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీనిధి రుణాలు చెల్లించిన వారిపై శాఖా పరమైన చర్యలు

### స్త్రీ నిధి మేనేజర్ శ్రీనివాసరావు

పంగులూరు, మేజర్‌న్యూస్: స్త్రీనిధి రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లించని వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని స్త్రీ నిధి మేనేజర్ టేక్కం శ్రీనివాస రావు అన్నారు. బుధవారం పంగులూరు లోని వెలుగు కార్యాలయంలో జరిగిన వివోఏల రివ్యూ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. స్త్రీనిధి రుణాలు విరివిగా తీసుకోవాలని అయితే సకాలంలో రుణాలు చెల్లించాలని ఆయన కోరారు. స్త్రీ నిధి రుణాల ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని, కుటుంబాలను అభివృద్ధి పథంలో నడుపుకునేందుకు ఈ రుణాలు ఎంతో ఉపయోగపడగలవని అన్నారు. డిఎంజి భాస్కర్ మాట్లాడుతూ, మొబైల్ బుక్ కీపింగ్,గ్రేడింగ్ , లోకోస్ ఏల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు సాల్మన్, సురేష్, చంద్ర, అకౌంటెంట్ భాస్కరమ్మ, సీసీలు పాల్గొన్నారు.

**వివో ఏల నూతన కార్యవర్గం ఎన్నిక**

మండల వివోఏల నూతనకార్యవర్గాన్ని బుధవారం వెలుగు కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివోఏల సంఘం నూతన అధ్యక్షురాలుగా తోకచిచ్చు చిన్న, ఉపాధ్యక్షురాలుగా బొగ్గవరపు కల్పన, కార్యదర్శిగా మేక నాగమణి, సహాయకార్యదర్శిగా బాచిన మనో రంజని, కోశాధికారిగా నాదెండ్ల లక్ష్మీ తిరుపతమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మంత్రి డా. డోలా సమక్షంలో 20 దళిత కుటుంబాలు టీడీపీలో చేరిక



టంగుటూరు, మేజర్‌న్యూస్: దళితులకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం టంగుటూరు మండలం జయవరం గ్రామానికి చెందిన 20 దళిత కుటుంబాలు టీడీపి గ్రామ పార్టీ అధ్యక్షుడు యర్రమోసు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో వైసీపీని వీడి మంత్రి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మంత్రి డాక్టర్ డోలాశ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ వైసీపీ దళితులను మోసం చేసిందని, అందుకే ఆ పార్టీని వీడి రాష్ట్ర అభివృద్ధికి పాడుపడు తున్న టీడీపీలో చేరు తున్నారని అన్నారు.

## తల్లిని పోషించని కుమారుడిపై బైండోవర్

### తల్లికి భూమిని స్వాధీనం చేసిన అధికారులు



పంగులూరు, మేజర్‌న్యూస్: తల్లి భూమిని తీసుకొని తల్లిని పోషించని కుమారుడిపై బైండోవర్ చేసి ఆ భూమిని అధికారులు తల్లికి అప్పగించిన సంఘటన బుధవారం పంగులూరు మండలంలోని కొండమూరు గ్రామంలో జరిగింది. వివరాల్లోకెళితే మండలంలోని కోటపాడు గ్రామానికి చెందిన బత్తుల రామకోటి, శేషమ్మ దంపతుల రెండవ కుమారుడు బత్తుల శ్రీను. రామకోటి కొద్ది కాలం క్రితం మరణించాడు. కొండమూరు గ్రామంలోని సర్వే నెంబరు 2-1 లో 31 సెంట్లు భూమిని తన కుమారుడు బత్తుల శ్రీను దౌర్జన్యంగా ఆక్రమించుకొని, సాగు చేసుకుంటున్నాడనీ, తన పోషణను చూడటం లేదని తల్లి బత్తుల శేషమ్మ గత నెల 11వ తేదీన బాపట్లలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు అర్జీ పెట్టుకుంది. ఈ విషయమై బుధవారం పంగులూరు మండల తాసిల్దా ర్ పి.సింగారావు, ఎంపీడీవో కే .స్వరూప రాణి, రేణింగవరం ఎస్సై వినోద్ బాబు, కొండమూరు గ్రామం వెళ్లి విచారణ జరిపారు. అధికారులు విచారణ జరిపి బత్తుల శీను తన తల్లికి చెందిన 31 సెంట్లు భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నాడని నిర్ధారించి,ఎం సి 47 ద్వారా అతనిపై బైండోవర్ చేయించారు. శీను అక్రమంగా సాగు చేసుకుంటున్న 31 సెంట్లు భూమిని అర్జీదారు బత్తుల శేషమ్మ కు అప్పగించినట్లు తాసిల్దార్ సింగారావు తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే చర్యలు

### ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలుకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారి నైన ఉపేక్షించేది లేదని ముండ్లమూరు ఎస్ఐ వై.నాగరాజు అన్నారు. శంకరాపురం గ్రామంలో ప్రజలతో బుధవారం ఎస్ఐ సమావేశం అయ్యారు. గ్రామాన్ని సందర్శించి అక్కడ ప్రజలకు ప్రస్తుతం నెలకున్న పరిస్థిలు గురించి, ఎటువంటి గొడవలకు పాల్పడకుండా ఉండేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గొడవలకు పాల్పడకుండా ఐక్యమత్యంతో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అదే విధంగా గ్రామంలో బెల్ట్ షాప్‌ల ద్వారా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామంలో కోడి పందేలు, పేకాట గాని ఆడిన నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలగా చేశారు. మైనర్ లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని ఎస్ఐ నాగరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్.ఐ వెంకటేశ్వర రెడ్డి, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోదరుడు నిరంజన్ పుట్టినరోజు వేడుకలు



పొదిలి, మేజర్‌న్యూస్:రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రరాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు) సోదరుడు, వరికుంట డేవిడ్ కుమారుడు టిడిపి క్రియాశీలక సభ్యుడు వరికుంట్ల నిరంజన్ పుట్టినరోజు వేడుకలు స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లోని పండు చికెన్ సెంటర్ వద్ద బుదవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోళ్ల శ్రీను, నారాయణ, వెలుగు వెంకటేశ్వర్లు, షేక్ జహీర్, మస్తాన్ భాష, ముళ్ళ హన్ను, షేక్ బాజీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మంగళగిరిలో మంత్రి నారా లోకేష్‌ను బుధవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి లోకేష్ నారాయణ రెడ్డికి హామీ ఇచ్చారు.

## పలు సమస్యలపై మంత్రి లోకేష్‌ను కలసిన నాయకులు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మంగళగిరిలో ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసి సుంకేసుల గ్రామ సమస్యల గురించి, జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని భవనాల మరమ్మత్తుల గురించి, వంటశాల నిర్మాణం, అదనపు తరగతి నిర్మాణం గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి చంద్రగుంట్ల నాగేశ్వరరావు, దూదేకుల ఖాసిం వలి కలిసి వివరించడం జరిగింది. స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ చైతన్య విద్యార్థికి బంగారు పతకం



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఇటీవల కాకినాడలో జరిగిన స్టేట్ ఫ్లోర్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సింగరాయకొండ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థి షేక్ అఫ్రష్ బంగారు పథకాన్ని సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.లక్ష్మణ సూర్యారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బంగారు పతకం సాధించిన అఫ్రెష్‌ను ప్రిన్సిపాల్ లక్ష్మణ్ సూర్యరావు, పాఠశాల పిఈటి వేణు, విద్యార్థి తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## శ్రీ యోగి నారాయణ మఠంలో ఆకుపాటి పూజలు



పామూరు, మేజర్‌న్యూస్: బెంగళూరు నుంచి 60 కిలోమీటర్ల దూరంలో కైవారాలో వెలిసి ఉన్న శ్రీ యోగి నారాయణ మఠంను ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సమేతంగా బుధవారం పూజలు నిర్వహించారు. మఠం అర్చకులు ఆకుపాటి వెంకటేష్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేసి స్వామి జీవిత చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీయోగి నారాయణ మఠం ను సందర్శించడం, పూజలు నిర్వహించడం, స్వామివారి జీవిత చరిత్రను అర్చకుల ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. స్వామివారి చల్లని దీవెనలు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకుపాటి వెంకటేష్ తెలిపారు.

# రీసర్వే చేయని గ్రామాల్లో ముందస్తు సదస్సులు



బాపట్ల, మేజర్‌న్యూస్: రెవిన్యూ సదస్సులు డిసెంబర్ 6 వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. ప్రతి రెవిన్యూ గ్రామంలో సదస్సులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. సదస్సులపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల ద్వారా ప్రజల సమస్యలకు పూర్తిగా పరిష్కారం దొరకాలన్నారు. గ్రామాల వారీగా తహసిల్దార్లు షెడ్యూల్ ప్రకటించుకోవాలన్నారు. రీసర్వే పూర్తికాని రెవెన్యూ గ్రామాలలో ముందస్తుగా సదస్సులు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి రెవెన్యూ శాఖ మంత్రి, సీసీఎల్ఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లారు. బాపట్ల జిల్లాలో 277 రెవెన్యూ గ్రామాలు ఉండగా, 71 గ్రామాలలో రీ సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన 26 గ్రామాలలో రీసర్వే జరుగుతోందన్నారు. రీసర్వేపై నిర్వహించిన సభలలో 4,230 అర్జీలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. అందులో 1,009 అర్జీలు కేవలం రెవెన్యూకి సంబంధం చినవేనన్నారు. వీటిలో 40% అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించామన్నారు. మిగిలినవి సర్వేకు సంబంధించిన ఫిర్యాదులేనన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు నియోజకవర్గాన్ని జిల్లాలో కలపాలి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకుండా కాలయాపన చేస్తున్న నేపథ్యంలో ఈనెల 23వ తేదీ ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కందు కూరులోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపడుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సభలో వాగ్దానం చేశారు. నేటికీ ఆ ప్రక్రియ మొదలు కాకపోవడంతో ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని విద్యార్థులు మేధావులు ప్రజలు కందుకూరు నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపే వరకు పోరాటానికి సిద్ధం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేస్తూ కందు కూరు,అద్దంకి నియోజకవర్గాలు ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా అధికారంలోకి వస్తే వెంటనే అమలు చేస్తానన్న ముఖ్యమంత్రి ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. కందుకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నిరసన తెలిపే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని ఉద్యోగస్తులకు విజ్ఞప్తి చేశారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే చంద్రశేఖర్



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీకి చెందిన ఇరువురు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో కాళ్లు చేతులు నడుము విరిగిన విషయం తెలుసుకొని బుధవారం త్రిపురాంతకం వచ్చిన సందర్భంగా అంబేద్కర్ కాలనీ చెందిన నీసు అక్కన్న బొందలపాటి బాబు అనువారు రోడ్డు ప్రమాదంలో దెబ్బతిన్న విషయం తెలిసి వెంటనే క్షతగాత్రుల గృహాలకు వెళ్లి ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెళ్లి పరామర్శించారు. వారికి ఆరోగ్యపరంగా అవసరమైన సహాయ చర్యలు సహాయపడతారని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ వెంట స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మి మండల పార్టీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కర్ణమాల కోటి, చప్పిడి శీను, షేక్ సైదా, బి.వెంగళరావు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బింగినపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వామి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. గ్రామంలోని ఎస్టీ కాలనీలో చర్చిలో ప్రార్థనలు నిర్వహించి పేదలకు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెం ట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సన్నెబోయిన మాలకొండయ్య, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూడి రోసిరెడ్డి, నాయకులు నూకసాని శ్రీనివాసులు, నూకసాని సుధాకర్, నూక సాని శివకోటయ్య, అల్లడి ఏడుకొం డలు, బక్క రమణారెడ్డి, గుమ్మడి పార్దు, నూకసాని వెం కటేశ్వర్లు, మంచు మాలకొండయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపు రెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో మంత్రి స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సింగరాయ కొండ పట్టణంలోని అభాగ్యులు, నిరుపేదలకు ఆహారాన్ని పంపిణీ చేశారు. ఆయన వెంట ఓలేటి రవి శంకర్ రెడ్డి, తుమ్మ కోటేశ్వరరావు, తన్నీరు నాగేంద్రబాబు, శ్రీను పాల్గొన్నారు.

## మంత్రి స్వామికి జన్మదిన శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పెద్ద దోర్నాల తెలుగుదేశం నాయకులు సాంఘిక సంక్షేమ, సచివాలయం, గ్రామ వాలంటీర్ల వ్యవహారాల శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు టిడిపి నాయకులు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, ఒంగోలు పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పొట్ట పోగు చంటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నగరం మండల కేంద్రంలో ఉన్న వెలగపడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఈనెల 6 వ తేదీ నుండి నెహ్రూ యువ కేంద్రం గుంటూరు ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 2024 సంవత్సరం ఉత్సవ్ కార్యక్రమాలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా అనేక పోటీ కార్యక్రమాలు నిర్వహించబడ తాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తామన్నారు. జిల్లాస్థాయిలో ఉన్నటువంటి ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని నైపుణ్యతను ప్రదర్శించి అనేక బహుమతులు పొందాలన్నారు. కళాశాల సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అకడమిక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వర్లరావు ఈ సదా అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు.

## సచివాలయాన్ని సందర్శించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సచివాలయం-1లో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం డి.పి.ఓ రమేష్, డి.పి.ఏ షైనీ గర్భవతుల నమోదు హైరిస్క్ గర్భవతులు వాళ్లకి ప్రభు త్వం తరపున అందుతున్న సేవలు నమోదు చేసిన రికార్డులను బుధవారం పరిశీలించారు. గర్భవతులకు అభ ఐడీలు లింక్ చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే.శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు సీతారామయ్య, గాయత్రి పద్మ పాల్గొన్నారు.

# 87వ జన్మదిన వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: మాజీ మంత్రి గాదె



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున హాజరైన అభిమానులకు, బంధువులకు, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి. బాపట్ల పట్టణం పటేల్ నగర్ గాదె వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో గాదె మాట్లాడుతూ ఇటీవల జరిగిన 87వ జన్మదిన వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుండి ముఖ్యంగా బాపట్ల నియోజకవర్గం నుండి వేలాదిగా పర్చురు కు వచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన అభిమానులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 5 పర్యాయాలు శాసనసభ్యుడిగా మూడు పర్యాయాలు పర్చూరు రెండు పర్యాయాలు బాపట్ల ప్రజల చేత ఎన్నుకోబడ్డారని పర్చూరు నుండి ప్రాతినిధ్యం వహిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రొహిబిషన్, ఎక్సైజ్ మినిస్టర్ గా సేవలందించానని బాపట్ల ప్రాతినిధ్యం వహిస్తూ దేవాదాయ శాఖ మంత్రిగా చేశానన్నారు.

# ఘనంగా డాక్టర్ లలిత్‌సాగర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు







దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, భర్త తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం రాష్ట్ర టిడిపి దివ్యాంగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందు వెంకట్రావు ఆధ్వర్యంలో ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి గృహంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, తన అభిమాన నాయకునికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు కడియాల రమేష్, దర్శి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం నాయకులు పూసల ఓబియ్య, సింగం శెట్టి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**లలిత్ సాగర్ నివాసంలో బర్త్‌డే సంబరాలు...**

పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా కడియాల రమేష్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, కడియాల శివ పాల్గొని కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజక వర్గంలోని వివిద హెూదాల్లో ఉన్న సీనియర్ టిడిపి నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**వృద్ధులుకు దుప్పట్లు పంపిణీ...**

దర్శి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన సందర్భంగా దర్శి కురిచేడు రోడ్డులోని శ్రీ షిరిడి సాయిబాబా వృద్ధ శ్రమంలో అనాధ వృద్ధులకు అన్నదానము పండ్లు స్వీట్లు కేక్ కటింగ్ నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు దుప్పట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో నారపు శెట్టి పాపారావు,కడియాల రమేష్‌బాబు, మారెళ్ళ వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, దర్శి మండలం ఉపాధి హామీ పథకంలో పనిచేసిన సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

**ఫీల్డ్ అసిస్టెంట్స్ ఆధ్వర్యంలో....**

ముండ్లమూరులోని టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలను ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఘనంగా నిర్వహించారు.

దర్శి నియోజకవర్గం అభివృద్ధి పదంలో నాదేపెందుకు గొట్టిపాటి లక్ష్మి, సాగర్ దంపతులు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

## ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటాం : డాక్టర్ రాజేష్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని సరయున్ హాస్పిటల్‌లో డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ప్రధమ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా హాస్పిటల్‌లో ప్రతి బుధవారం ఓపి ఉచితం, ప్రతి ఆదివారం షుగర్ పరీక్షల తోపాటు మరికొన్ని పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ సమయంలోనైనా ఫోన్ చేస్తే ప్రజలకు అందుబాటులోఉంటామని డాక్టర్ రాజేష్ తెలిపారు. డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ సరయున్ హాస్పిటల్ నందు గర్భవతులకు సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు చేయటమే మా లక్ష్యంగా భావిస్తామని ఆమె తెలిపారు. మండలంలో నెలకు రెండుసార్లు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సింగరాయకొండకు చెందిన మర్రి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మా అమ్మాయి వెన్నెల గర్భిణీగా ఉన్నప్పుడు ఒంగోలులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తీసుకుని వెళ్ళితే డాక్టర్లు కనీసం చెయ్యి పట్టుకొని కూడా పరీక్షించకుండా టెస్టులు రాసి ఆ రిపో ర్టులు చూసి మందులు రాశారని ఆమె తెలిపారు. డాక్టర్ సుస్మిత ఆ రిపోర్టులు అన్ని పరిశీలించి రోగికి మనో ధైర్యాన్ని కల్పించి సాధారణ కాన్పు చేశారని ఆమె తెలిపారు. హాస్పిటల్లో సేవలు అందుకున్న పలువురు మహి ళలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల 102వ జయంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: తన అజరామరమైన గాత్రంతో తెలుగు పాటను సుసంపన్నం చేసిన గానగంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు అని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అన్నారు. పద్మశ్రీ ఘంటశాల, ఎస్వీ రంగారావు సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఘంటశాల 102వ జయంతి సందర్భంగా సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి కళాకారులు, గాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంస్థ నిర్వాహకులు ఆకుల శ్రీనివాసరావు, వి.కనకరావు ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న పొన్నూరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గాయనీ గాయకులు పెండ్యాల సాయిమాస్టర్, ఎన్నూరు నాగేశ్వరరావు, ఐ.మురళీకృష్ణ, మా మూర్తి, చల్లా నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రసాద్, యు.కోటేశ్వరరావు, భాస్కరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి మిఠాయిలు పంచిపెట్టారు.



## ఏడేళ్ల సమస్యకు ఏడు రోజుల్లో పరిష్కారం చూపిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్: ఏడేళ్లుగా ఆస్థి ఉన్న అవసరానికి అమ్ముకోలేరు.. అవసరాలు తీరడం లేదని బాధపడుతున్న ఆ గ్రామ వాసులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుభవార్త తెలిపారు. మండల కేంద్రమైన లింగ సముద్రంలో ఏడేళ్లుగా పరిష్కరంకాని సర్వే నెంబర్ 79 సమస్యను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఏడు రోజుల్లో పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలో గత 7 సంవత్సరాలుగా ప్రజలు నివాసం ఉంటున్న సర్వే నెంబర్ 79 లో గ్రామ కంఠంలో 18.80 సెంట్లు రిజిస్ట్రేషన్లు కాక తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చిన సమస్యకు పరిష్కారం చూపని గత పాలకులను ప్రజలు కోరిన సమస్య పరిష్కారం కాలేదు. గత నెల 26వ తేదీన లింగ సముద్రం మండలంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సర్వే నెంబర్ 79 గ్రామ కంఠంలో రిజిస్ట్రేషన్ నిలుపుదల సమస్యను గ్రామ ప్రజలు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావుకు అర్జీ రూపంలో సమస్యను తీసుకువెళ్లడం జరిగింది. ఆరోజు ఎమ్మెల్యే ప్రజలకు సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యే సమస్య తీవ్రతను నెల్లూరు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలు పడుతున్న ఇబ్బందిని తెలిపారు. ఎమ్మెల్యే పరిశీలనను పరిశీలించిన కలెక్టర్ సమస్య ను పరిష్కరించి సర్వేనెంబర్ 79 లో రిజిస్ట్రేషన్లు జరుపుకునే విధంగా ఉత్తర్వులు విడుదల చేశారు.ఈ సందర్భంగా లింగసముద్రం గ్రామ ప్రజలు తమ సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలి: హోంమంత్రి అనిత



బాపట్ల మేజర్‌న్యూస్:విపత్తులను సమర్ధంగా ఎదుర్కొనేలా ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో రాజధాని నుంచి బుధవారం ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. భారీవర్షాలు, వరదలకు రాష్ట్రంలో నదులకు వరద ముంపు ఉందని, విపత్తుల సమయంలో ప్రాణ నష్టం, పశు నష్టం జరగకుండా చూడటమే అత్యంత ప్రాధాన్యమని హెూం మంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం ముందస్తు జాగ్రత్తలు, సహాయక చర్యలు పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటప్పుడు డ్రోన్లు వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. సచివాలయ సిబ్బంది ద్వారా స్థానిక నీటి వనరులపై శిథిలావస్థలో ఉన్న చప్టాలను, లోలెవెల్ బ్రిడ్జిలను గుర్తించి వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని ఆమె చెప్పారు. అదేవిధంగా నీటి ముంపునకు గురయ్యే ఇల్లు, పంట పొలాలను గుర్తించి వాటి వివరాలను సాంకేతికంగా యాప్‌ను రూపొందించి అందులో నమోదు చేయాలన్నారు. గ్రామస్థాయిలో ఆపద మిత్ర కింద నాలుగు లేక ఐదుగురిని ఏర్పాటుచేసుకొని వారికి ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల మాదిరి వారిని బలోపేతం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 30 లంక గ్రామాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఐఏఎస్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. బోట్లు ఎక్కువగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని, బోట్లను సమకూర్చాలని కోరారు. లంక గ్రామాల ప్రజలు తమ పశువులను వదిలి పునరావాస కేంద్రాలకు రావడానికి ఆసక్తి చూపటం లేదన్నారు. అందుకుగాను జిల్లాలోని ఒక గ్రామంలో సిఎస్ఆర్ నిధుల కింద 2000 చదరపు అడుగులలో భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామనన్నారు. అందుకు సుమారు రూ.50 లక్షలు ఖర్చు అవుతుందని (జి.ఎస్.టి లేకుండా) తెలిపారు. లంక గ్రామాల్లో రోడ్లు సరిగా లేవని, వాటిని సరి చేయించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బిల్లులకు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ వెంకట మురళి మంత్రి వంగలపూడి అనితకు వివరించారు. సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, అగ్నిమాపక విపత్తు నివారణ అధికారి మాధవరావు పాల్గొన్నారు.



## మంత్రి డాక్టర్ స్వామిని కలసిన కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజ నేయ స్వామిని మర్యాదపూర్వకంగా బీజేపీ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రశేఖర్ బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాల వేసి సాలువ కప్పి సత్కరించారు.

## నేడు ఆర్‌ఎల్.పురంలో ఉచిత వైద్య శిబిరం

చీమకుర్తి, మేజరన్యూస్: మండలం లోని ఆర్ ఎల్ పురం గ్రామంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ పాలి క్లినిక్ సహకారంతో 5వ తేదీ గురువారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్‌ఎల్.పురంలోని జడ్పీ ప్రైమరీ స్కూలులో నిర్వహించనున్నారు. ఈ వైద్య శిబిరంలో చూపించుకున్న వారికి ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ లో నెల రోజులు ఉచితంగా ఓ.పి., చూడడం జరుగుతుందని, నిర్ణీత పరీక్షలపై 50% రాయితో ఇవ్వడం జరుగుతుందని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రత్నకుమార్, సెల్ 8886667915 సంప్రదించవచ్చునన్నారు.

## అరుణి నరేష్‌కు అభినందనలు




నిజాంపట్నం, మేజర్ న్యూస్: గత నెల 30వ తేదీ నుండి డిసెంబర్ 3 వ తేదీ వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన సౌత్ వెస్ట్ వెయిట్ లిఫ్టింగ్ యూని వర్సిటీ నేషనల్ కళాశాల విద్యార్థి ఏ. అరుణి నరేష్ 297 కేజీల బరువు ఎత్తి తృతీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా బుధవారం కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ యూనివర్సిటీలో జరిగిన నేషనల్ గేమ్స్ లో తృతీయ బహుమతి పొందడం అభినందిమన్నారు. విద్యార్థినీని అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడా మీక్ డైరెక్టర్ వి. వెంకటేశ్వరరావు, సూపర్నెంట్ పి అమరేష్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వై. సాంబమూర్తి, అధ్యాపకులు ,అధ్యాపకేత్రి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సంఘటన్ పర్వ్ 2024 కార్యశాల బాపట్ల



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : బాపట్లలో నిర్వహించిన సంఘటన్ పర్వ్-2024 జిల్లా స్థాయి కార్యశాలలో బీజేపీ నేతలు పాల్గొని విజయవంతం చేశారు.బాపట్ల కాపు కళ్యాణ మండపములో బీజేపీ జిల్లా క్రియాశీలక సభ్యుల సమావేశము జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ ,జిల్లా ఇంచార్జి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగింది.ముఖ్య అతిధిగా రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్జీ హాజరయ్యారు. రాబోవు రోజుల్లో బూత్ కమిటీలు వేయాలని ప్రతి బూతులో 10 మంది తో కమిటీ వేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా జీఎస్ లు గణేష్, రామకృష్ణ, భావనారాయన, మాజీ జిల్లా అధ్యక్షుడు మువ్వల వెంకటరమణ.,జిల్లా నాయకులు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వం కార్యకర్తలకు సంక్షేమం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయతీ పరిధిలో టిడిపి సభ్యత్వం టీడీపీ యువనాయకులు, వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక నాయుడు అధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎస్టీకాలనీలో పలు కుటుంబాలను కలిసి టిడిపి సభ్యత్వ నమోదు సంక్షేమం గురించి టిడిపి కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన వివరించి పలువురిని టిడిపి కుటుంబసభ్యులుగా సభ్యత్వం నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు వెంట పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## బీజేపీ సమావేశంలో ఇండ్ల వెంకటసత్యం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం ఒంగోలులో భారతీయ జనతాపార్టీ అధ్వర్యంలో జరిగిన సమావేశం ర్యాలీలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం, పలువురు నాయకులు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన ర్యాలీలో హిందువులపై దాడిని ఖండిస్తున్నట్లు హిందుమతాన్ని అభివృద్ధి చేయడానికి హిందువులు సమిష్టిగా కృషిచేయాలని అగ్రనాయకులు అన్నట్లు మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం తెలిపారు.

# ఘనంగా లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడియాల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వృత్తి లోనూ ఇటు రాజకీయంగానూ ఎప్పుడు ప్రజల శ్రేయసు కోరుకొనే మంచి మనసున్న వ్యక్తి లలిత్ సాగర్ అని అటువంటి వ్యక్తి ఇలాంటి జన్మదిన వేడుకలుమరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని దేవున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 7న నిర్వహించే జరుగు మెగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఒక పండగ వాతావరణంగా జరపాలని మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వదన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో ప్రాథమిక ప్రాథమిక ఉన్నత కేజీబీవీ పాఠశాల హెచ్‌ఎంలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాలు నిర్వహించేటప్పుడు ఎస్ఎంసి సభ్యులను గ్రామ పెద్దలను అదేవిధంగా పూర్వ విద్యార్థులను అందరిని ఆహ్వానించి ఈ కార్యక్రమం ఒక పండగ వాతావరణంగా నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం సంబంధించి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఆహ్వాన కమిటీలు శానిటేషన్ కమిటీలు హెల్త్ కమిటీలు భోజన కమిటీలు ఈ విధంగా అన్ని కమిటీలను ఏర్పాటు చేసుకొని వర్క్‌ని అందరూ డివిజన్ చేసుకుని ఎస్ఎంసి సభ్యుల సహకారంతో విజయవంతంగా ఈ కార్యక్రమం చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## 6 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వ తేది నుండి జనవరి 9వతేది వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు మండల తహశీల్దార్ డి.మంజునాధరెడ్డి అన్నారు. బుధవారం తహశీల్దార్ మాట్లాడుతూ 6వతేది పెదగోగులపల్లె, 7మును నూరు, 9నాగులవరం, 10 పెదరాజుపాలెం, నలజనంపాడు, 11 కంభంపాడు, దర్శితిమ్మక్కపల్లి, 12 ఏకునాంపురం, తుమ్మకుంట, 16 ఆనికాళ్ళపల్లె, 17చింతలపాలెం, 18గుంతచెన్నంపల్లె, 19అంబవరం, 20 ఏ.కొత్తపల్లి, 21 కొండబోయినపల్లె, రంగనాయునిపల్లె, 23 డిజిపేట, 24 బోయమడుగుల పంచాయతీ, 26 వెంకటాయచెరువు, 27 సి.ఎస్.పురం, 28 రేగులచెలక, యం.వి.పల్లి 30 వి.బైలు, యంయంపల్లి, 31 చెన్నపునాయునిపల్లె, జనవరి 2చింతపూడు, 3 కోమటిగుంట్ల, 4 కోవిలంపాడు, అరివేముల, 6 బోడావులదిన్నె, బొంతవారిపల్లె 7, ఉప్పలపాడు, ముండ్లపాడు, 8 నల్లమడుగుల రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తామని రైతులు తమ భూములకు సంభందించి సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ మంజునాధరెడ్డి తెలిపారు.

# బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామానికి చెందిన నున్నా సోమలింగం ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి నున్నా వసుంధరకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించారు. తమ పరిస్థితిని తెలుసుకుని తమకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, రామచంద్రారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఆర్థిక సాయం



చీరాల, మేజర్‌న్యూస్: ఎన్ఆర్ అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో 39వ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఒడిస్సాలోని భువనేశ్వర్, కళింగ స్టేడియంలో ఈ నెల 7నుండి 11వరకు జరుగనున్న పోటీలకు ఎంపికై 5వ తేది భువనేశ్వర్ బయలు దేరనున్న, నేపథ్యంలో వై.యశ్వంత్ రాజ్, పి.మహాలక్ష్మి అనే జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఖర్చులకు, షూష్ కొనుక్కొనుట నిమిత్తం వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆర్థిక సహకారంతో రూ.12,600లు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కోచ్ పులుగు ధనుంజయ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బుధవారం గ్రౌండ్ నందు అందజేసి, లాంగ్ జంప్, పరుగు పందెంలో బాగా రాణించి, చీరాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకరరావు, వలివేటి మురళీకృష్ణ, తిరుపతిరావు, వీరాంజనేయులు, నారాయణమూర్తి, పూర్ణచంద్రరావు, రాముడు, సుబ్బారావు, నారాయణ, రమేష్, భాస్కరరావు, చెంగలరాయుడు, శ్రీనివాసరావు, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజుపాలెం, ముడివేములలో పొలం పిలుస్తుంది

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం, ముడివేముల రైతు సేవా కేంద్రం పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి కే.నీరజ, ప్రకాశం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఏ.శైలజారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.శైలజ మాట్లాడుతూ వరి మొక్కజొన్న కంది మరియు మిరప పంటలలో ఆచరించవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఎన్జీవో, ట్రెజరీ నేతలు అభినందనలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.చిరంజీవిని ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ సంఘం, ఏపీ ట్రెజరీ అసోసియేషన్ సంఘం ఇతర ఉద్యోగులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా మార్కాపురం జేఏసీ చైర్మన్ డాక్టర్ బి.వి.శ్రీనివాస్ శాస్త్రి, సహాయ ఖజానాధికారి కెనడీ మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రధమంగా మార్కాపురం మండలానికి తహసిల్దార్ చిరంజీవికి మార్కాపురం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం ఈ మండలానికి గర్వకారణంగా ఉందని ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారని రెవెన్యూ సేవలను ప్రజలకు అందించడంలో మార్కాపురం తాసిల్దార్ ఎల్లవేళలా ముందుంటున్నారని ప్రశంసించారు.

## వృద్ధురాలికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం ఛత్రపతి శివాజీ మహరాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆద్వర్యంలో కర్లపాలెం లంక ఛానెల్ కట్టపై ఉంటున్న వృద్ధురాలికి 10 బియ్యం ,రగ్గును ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రతి సోమవారం పేదలకు శివాజీ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాపల సుబ్రహ్మణ్యం, మహేష్ గౌడ్,మంతెన నాగవర్మ, హనుమంతరావు నాయుడు,మంతెన అంజిరాజు,మంతెన హర్షవర్ధన్ రాజు,కృష్ణకాంత్ పాల్గొన్నారు

## రోడ్డు విస్తరణకు సహకరించాలి: ఎస్సై



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలోని కనిగిరి పట్టణంలో రహదారుల విస్తరణలో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు రహదారుల ఆక్రమణకు గురైన కట్టడాలను తొలగించడంలో భాగంగా హనుమంతునిపాడు ఎస్సై కే.మాధవరావు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ అరికట్టాలంటే రోడ్డు అక్రమాలను తొలగించవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణంలో రహదారుల ఆక్రమ దారులు ప్రతి ఒక్కరు సహకరించి నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## భజరంగ్‌దళ్ గూండాలను అరెస్టు చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చంగయ్యపై బజరంగ్ దళ్ గుండాలు దాడి చేయడాన్ని పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎల్. రాజశేఖర్, ఐయఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్. మోహన్, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బి. పద్మ, కెయన్ పియస్‌స్ జిల్లా సహాయ కార్యదర్శి జార్జి తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ చంగయ్యపై దాడి చేసిన బజరంగ్ దళ్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పిడియస్‌యు, ఐయఫ్‌టియు కేయన్‌పియస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ చంగయ్యపై బజరంగ్ దళ్ గుండాలు దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎల్. రాజశేఖర్ మాట్లాడుతూ యస్.వి యూనివర్సిటీలో ప్రొఫెసర్ చంగయ్యపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ ఆర్. మోహన్, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు జాలన్న, పేరయ్య, రామ్మోహన్, హనుమంతరావు, హనుమంతరావు, చొప్పర శ్రీనివాస్, మహేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి



పంగులూరు, మేజర్‌న్యూస్: రబీ కాలంలో వేసే పంటలకు రైతులు ఫసల్ బీమా యోజనపంటల బీమాను సద్వినియోగం చేసు కోవాలని మండల వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని ఆరికట్లవారిపాలెం, ముప్ప వరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శనగ పంట సాగు చేయు ప్రతి రైతు తప్పనిసరిగా కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా కార్బన్డిజం అనే మందు కేజీ విత్తనానికి 2.5 గ్రాములు కలుపుకొని విత్తనశుద్ధి చేయడం వల్ల విత్తనం ద్వారా భూమిలో ఉన్నటువంటి వ్యాధికారక సిలింద్రాలను నశింప చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మాగులూరి వీరాంజనేయులు, మార్కెటింగ్‌శాఖ నుండి బాలకృష్ణ, వ్యవసాయ శాఖ సిబ్బంది అలెగ్జాండర్,దిల్జా ఇతర రైతులు పాల్గొన్నారు.

## ప్రకాశంలో కలపాలని మౌనదీక్ష



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గంను ప్రకాశం జిల్లాలో కలపకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా ఈనెల 23వతేదీ కందుకూరులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపడుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కానీ నేటికీ ఆ ప్రక్రియ మొదలు కాలేదు అందుకు నిరసనగా ఈనెల 23వ తేదీ నాడు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు మౌనదీక్ష నిర్వహిస్తానని తెలిపారు. కావున నియోజకవర్గంలోని విద్యార్థి మేధావులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

# ‘ఘంటసాల’కు ఘననివాళులు



చీమకుర్తి, మేజరన్యూస్: తెలుగు సినిమా సంగీతాన్ని ఎవరెస్టు ఎత్తుకు చేర్చిన ఘనత ఘంటసాల మాస్టర్ దేనని డా. మద్దాళి మాధవరావు పేర్కొన్నారు. శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీఅభయ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో ఘంటసాల 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద గల పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఘంటసాల జయంతిని పురస్కరించుకొని స్థానిక విద్యానికేతన్‌లో ఘంటసాల పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులు ప్రత్యూష, ప్రియాంక, రోషిని, లావణ్యఆఫియా, సింధు భవానిలకు మున్సిపల్ చైర్ పర్సన్ భర్త పూర్ణచంద్ర మరియు డాక్టర్ మీదుగా పూర్ణచంద్రరావు మరియు డా. మద్దాళి మాధవరావు చేతుల మీదుగా బహుమతులను అందజేచేశారు. ఈ సందర్భంగా 200 మందికి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, కే.వెంకట్రావు, విరాట్ స్టూడియో అధినేత గోనుగుంట సుబ్బారావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ ట్రస్ట్ చీరల పంపిణీ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడులో బుధవారం సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద వర్గాలకు చీరలు, పాంట్స్, చొక్కాలు పంపిణీ చేశారు. 28వ వారాన్ని పురస్కరించుకొని సంతనూతలపాడులోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల వెల్లంపల్లి సత్య నారాయణ గూడెం ప్రాంగణంలో గల సేవా సంకల్ప్ ట్రస్టు కార్యాలయం ఆవరణలో పేద వర్గాలకు సేవా కార్యక్రమాలతో పాటు అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు మండల జడ్పిటిసి దుంపా రమణమ్మ జన్మదినం, ట్రస్ట్ సభ్యులు శీలం మల్లారెడ్డి, రామ తులసిలు, దుంపా ఇంద్రసేనారెడ్డి, దివ్య జ్యోతిల వివాహ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా చెంచిరెడ్డి రమణమ్మలు కేక్ కట్ చేసి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదవర్గాలకు చీరలు, దుస్తులను, అన్నదాన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా ఎల్లమందరెడ్డి, సేవా సంకల్పు చారిటబుల్‌ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో 7న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 7న పేరెంట్స్-టీచర్స్ సమావేశం జరగనుందని, దానిని విజయవంతం చేయాలని మండల విద్యా శాఖాధికారి యం.ఇందిరా ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ హాల్‌లో పాఠశాల ప్రధాన ఉపాద్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వసంతరావునాయక్ మాట్లాడుతూ సమావేశ నిర్వహణ నిమిత్తం పాఠశాలస్థాయిలో వివిధ కమిటీలను ఏర్పాటుచేసి ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా సమావేశం నిర్వహణకు అజెండాను విడుదల చేయాలని అన్నారు. తరగతి వారీ విద్యార్థుల హాజరు, వ్యక్తిగత ప్రగతిని సబ్జెక్టుల వారీగా సబ్జెక్టు టీచర్లు తల్లిదండ్రులకు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమాలన్నీ డిసెంబర్ 7న మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఉపాద్యాయులు ప్రధానపాత్ర పోషించి విజయవంతం చేయాలని తెలియజేసారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సమీక్ష



కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కందుకూరు క్లస్టర్ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా డ్వామా కార్యాలయం నుండి క్వాలిటీ కంట్రోల్ అధికారులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశము నందు ఐదు మండలాల్లోని క్యాటిల్ షెడ్స్ త్వరగా నిర్మించాలని, సోక్ పిట్స్ పనులు ప్రారంభించాలని, హార్టికల్చర్ పనులు చేయాలని ,ఎస్సీ ఎస్టీలకు జాబ్ కార్డ్ ఇవ్వడం ఫారమ్ పాండ్స్ పనులు చేయాలని మొదలైన ఉపాధి హామీ పథక పనుల గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశమునకు ఐదు మండలాలకు సంబంధించిన అదనపు ప్రోగ్రామ్ అధికారులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## 7 నుంచి చదువుల పండగ ప్రారంభం

మర్రిపూడి, మేజర్ న్యూస్: మండలంలోని 54 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల పండుగ కార్యక్రమాలు ఈనెల7 తేదీ నుండి ప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖ అధికారి రంగయ్య తెలిపారు.41 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,7యుపి,6 జడ్పీ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో విద్యాబోధన మెరుగు,,విద్య వికాసానికి, సమస్యలు పరిష్కారానికి, ఈ కార్యక్రమం దిక్సూచిగా నిలుస్తుందని రంగయ్య వివరించారు. విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారిదిగా ఈ ప్రోగ్రాం నిలుస్తుందని,విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు చేరుకోవడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు మెంబర్ నుండి పార్లమెంటు సభ్యుల వరకు, గ్రామపంచాయతీ సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి వరకు పాల్గొనే అవకాశం ఉందని ఎంఈఓ బాలరంగయ్య వివరించారు,ఈ కార్యక్రమ విజయవంతనికి అందరూ కృషి చేయాలని కోరారు.



## స్నేహానికి విలువ నిచ్చే నాయకుడు రామారావు

మర్రిపూడి, మేజర్‌న్యూస్: స్నేహానికి విలువ నిచ్చే నాయకుడు దివంగత జాగర్లమూడి రామారావు అని ఆయన సేవలను పలువురు నాయకులు కొనియాడారు. బుధవారం మండలంలోని వేమవరంలో జరిగిన సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని, రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, టిడిపి అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఇనుకోలు పిచ్చిరెడ్డిలు రామారావు సేవలను, అతనితో ఉన్న సానిత్యాన్ని గురించి కొనియాడారు, రామారావుకి భార్య జ్యోతి, కుమారుడు కుమార్తె ఉన్నారు, ఈ కార్యక్రమంలో శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, సీనియర్ జర్నలిస్టు బొమ్మినేని వెంకట నరసయ్య, వాకుమల్ల రమణారెడ్డి, ఎస్సీ విభాగం నాయకులు కిన్నెర యాకోబు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘంటసాల విగ్రహ ఆవిష్కరణ



పొదిలి, మేజర్‌న్యూస్: చలన చిత్ర నేపథ్య గాయకులు, గాన గంధర్వులు దివంగత పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102 వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాన్ని పొదిలి మున్సిపల్ కమిషనర్ పూసల శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఘంటసాల జయంతి వేడుకలు స్థానిక త్యాగరాజనగర్‌లో నిర్వహించిన్నట్లు చైతన్య కళాస్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు నాగశ్రీ తెలిపారు. ఉదయం 10 గంటలనుండి రాత్రి పది గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు నాగశ్రీ సతీమణి ప్రసున అన్నారు.డాక్టర్ ఏస్ రహంతుల్లాచే ఘంటసాల అష్టావధానం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ గాయకులు వానపల్లి ప్రభాకర్, వివిధ ప్రాంతాల కళాకారులు, మండల విద్యా శాఖాధికారి ఎం శ్రీనివాసరెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతి రావు, డాక్టర్ మణి,మానవత కార్యదర్శి బండి అశోక్, గాయకులు షేక్ మహమ్మద్ రఫీ, రోటీ యస్థన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పిఎం ఫసల్ భీమా యోజన ఉపయోగించుకోవాలి: ఏడిఏ



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు దిగుబడి ఆధారిత పంటల బీమా పథకం కింద కొన్ని మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందని కందు కూరు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ తెలిపారు. నెల్లూరు జిల్లాలో ఈ రబీ సీజన్ కు 5 పంటలు అనగా వరి మినుము సెనగ, పెసర, వేరుశనగ పంటలు ఎంపిక చేయబడ్డాయి నెల్లూరు జిల్లాలో దిగుబడి ఆధారిత పంటల బీమా వర్తిస్తుంది. కావున రైతులు బీమా చేయించుకోవాలన్నారు.

## 6 నుంచి రెవెన్యూ సదస్సులు

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల ఆరవ తేదీ నుండి రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ కే రవిబాబు ఈ రెవెన్యూ సదస్సులు డిసెంబర్ 6 నుండి 2025 జనవరి 5వ తేదీ వరకు గ్రామాలు వారిగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఆయా గ్రామాల ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులలో పాల్గొని భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.





# కోలాహలంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు

## తూర్పునాయుడుపాలెం నివాసంలో సందడి వాతావరణం

### శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, కూటమి నేతలు, అధికారులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు కోలాహలంగా జరిగాయి. బుధవారం సాయంత్రం ఒంగోలు తూర్పు నాయుడుపాలెంలోని తన నివాసంలో కార్యకర్తలు, నాయకులు మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తెచ్చిన భారీ కేకు కట్ చేశారు. అనంతరం భారీ గజమాలలు, శాలువాలతో మంత్రిని కార్యకర్తలు, నేతలు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు పోటెత్తడంతో మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.



# రెవెన్యూ సదస్సులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## 6 నుంచి జనవరి 8 వరకు పటిష్టంగా నిర్వహించాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ మంత్రి అనగాని ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6 నుండి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మంత్రి అనగాని సత్యప్రసాద్, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచనలు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపేలా దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సు జరిగేలా జిల్లా కల్లెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. సదస్సుల్లో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని 826 రెవెన్యూ గ్రామాల్లో 298 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తికావడం జరిగిందని వివరించారు. భూ సమస్యలపై మొత్తం 8,889 అర్జీలు రావడం జరిగిందని, అందులో 6,283 అర్జీలు సర్వే సంబంధిత అంశాలపై రావడం జరిగిందని తెలిపారు. కాన్ఫెరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్ టీచర్స్ రాష్ట్రస్థాయిలో ప్రారంభం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో హాజరయ్యేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7న బాపట్ల జిల్లాకు రానున్నారని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని న్యూ విసి హాలులో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని బాపట్లలో ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా బాపట్లలో నిర్వహించడానికి సీఎం నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలోనూ ఈ సమావేశాలు జరుగుతాయన్నారు. ఒక్కొక్క ప్రజా ప్రతినిధి ఒక్కొక్క పాఠశాలకు వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థుల సమగ్ర ప్రగతి పత్రాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చిస్తారన్నారు. తద్వారా విద్యార్థుల హాజరు, విద్యా సంవత్సరంలో వారి పురోగతి, విద్యార్థుల ప్రవర్తన, నైతికత, నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఇంట్లో, పాఠశాలలో వ్యవహరించే తీరుపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఒకరికొకరు చర్చించుకునే గొప్ప అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తద్వారా విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చే అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. సీఎం పర్యటనను జయప్రదం చేయాలని జిల్లా సమాచార, పౌర సంబంధాలశాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి కోరారు.

# మెగా ఫుడ్ పార్కుల పథకం అమలుకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: మెగా ఫుడ్ పార్కుల పథకం అమలకు తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించిన మెగా ఫుడ్ పార్కులు, నిర్మాణం, వినియోగం, కేటాయించిన, వాడిన నిధులు, జరిగిన ఉత్పత్తులు, పార్కుల పెంపుదల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార పదార్ధాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి రవ్‌నీత్‌సింగ్ వివరణ ఇచ్చారు. ఆధునిక ఆహార ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించుట, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటుకు అనుసంధానించుట, ఆహార వృథాను తగ్గించుట, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కల్పించడం మెగా ఫుడ్ పార్కుల పథకం ఉద్దేశ్యాలని, వీటి ఏర్పాటుకు రాష్ట్రాలకు, ప్రైవేటు రంగ సంస్థలకు ఆర్థిక సహాయం కేంద్రం అందిస్తుందని తెలిపారు. దేశంలో మొత్తంలో 41 మెగా ఫుడ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించిందని, 2021 నుండి ఈ పథకం నిలిపివేశారని, రాష్ట్రానికి 3 మెగా ఫుడ్ పార్కులను ఆమోదించగా, అందులో రూ.49.92 కోట్లతో చిత్తూరు జిల్లాలో నిర్మించిన పార్కు 78 లక్షల టన్నుల సామర్ధ్యంతో, రూ.44.53 కోట్లతో వెస్ట్ గోదావరి జిల్లాలో నిర్మించిన పార్కు 21 లక్షల టన్నుల సామర్ధ్యంతో పనిచేస్తున్నాయని, కృష్ణాజిల్లాలో రూ 37.69 కోట్లతో నిర్మిస్తుందని తెలియజేశారు.





హైదరాబాద్ హైటెక్ సిటీ ఎక్సిబిషన్ సెంటర్‌లో బుధవారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, కీర్తిశేషులు డాక్టర్ కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్,ఆంధ్రప్రదేశ్ మంత్రి టీ.జి.భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జి.వెంకటేష్, జి.ఎం.ఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లికార్జునతో కలసి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు.

# యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

## విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో హోం మంత్రి అనిత



ఒంగోలు, మేజర్‌న్యూస్: విపత్తులను సమర్ధంగా ఎదుర్కొనేలా ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వి.అనిత అన్నారు. ఈ దిశగా బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ బి.చిన ఓబులేసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రాణనష్టం జరగకుండా చూడటం ప్రధానమని స్పష్టం చేశారు. ఇందుకోసం డ్రోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా సమర్థంగా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక నీటి వనరులపై శిథిలావస్థలో ఉన్న చప్టాలను గుర్తించి వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని కోరారు. కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డి.పి.ఓ వెంకట నాయుడు, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా వైద్యాధికారి పద్మజ, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏ.పీ.సి.పి డి.సి.ఎల్ ఎస్.ఈ రమేష్, రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ దేవానంద్, ఇరిగేషన్ ఎస్.ఈ వరలక్ష్మి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ సుశీల, ఏ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీ.వీ.రమణ, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం శ్రీనివాస రావు, జిల్లా పర్యాటక అధికారి బెనహర్ పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో దర్శి కళాశాల హాస్టల్

## 60 మంది విద్యార్థులకు రెండు మరుగుదొడ్లు - అపరిశుభ్ర పరిసరాలతో రోగాలబారిన విద్యార్థులు



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణంలోని ఎస్సీ కాలేజీ హాస్టల్‌ను ఎస్ఎఫ్ఐ బృందం బుధవారం పరిశీలించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. ఏ అధికారి వచ్చినా పట్టించుకోవడం లేదని, చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసు కువెళ్లినా రెండు మూడు రోజులు బాగుంటుం దని, ఆ తర్వాత యథాస్థితి కొనసాగుతుందని ఆరోపించారు. ఏడాది నుండి అద్దె భవనాలకు ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదని, దీంతో అద్దె భవనాలు సౌకర్యాలు లేకుండా కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సరిపడా సిబ్బంది లేని కారణంగా నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. జిల్లా అధ్యక్షులు కె.విజయ్ మాట్లాడుతూ దర్శి హాస్టల్ సమస్యపై జిల్లా అధికారులు స్పందించి తక్షణమే పరిశీలన చేసి, పరిష్కారం చేయాలని, లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిఐటియు దర్శి నాయకులు రంగారావు, నాగేశ్వరావు ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలి




దొనకొండ, మేజర్‌న్యూస్: పారిశుద్ధ కార్మికులు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని దొనకొండ మండల సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ కార్మికులకి గత 8 నెలల నుండి వేతనాలు లేక ఇల్లు గడవక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక అప్పు జీవనం సాగిస్తున్నారన్నారు. వెంటనే పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 8 నెలల వేతనాలు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల సిఐటియు కార్యదర్శి చెరుపల్లి అంజయ్య, దొనకొండ మండల సిఐటి అధ్యక్షులు కుందుర్తి అనీల్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ డ్రగ్స్ రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని జార్జి ఫార్మసీ ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు, మహిళలు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం సీఐ సుబ్బారావు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్బారావు సైబర్ క్రైమ్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సైదుబాబు, డా.రాజమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పంటలపై రైతులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు వేసిన పంటలకు తగుజాగ్రత్తలు తీసుకుని నష్టపడకుండా ఉండాలని మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని రేగులచెలక, చెన్నపునాయునిపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వరి,జొన్న పంటలను పరిశీలించి తెగుళ్ల నివారణ అధికదిగుబడికి పలుసూచనలు చేశారు. రైతులు వేసిన పంటలకు ఈపంట నమోదు భీమా తప్పనిసరి అని ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు ఉపయోగించుకోవాలని ఏవో రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏవో సంపత్ కుమార్, యంపిఇఓ పావలి శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది యం.రవి, వి.చిరంజీవి, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి స్వామి జన్మదిన వేడుకలు

కొండేపి, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన స్వగ్రామం అయినటువంటి తూర్పు నాయుడుపాలెంలో తమ నివాసం వద్ద మండలంలోని టిడిపి నాయకులు అధికారులు వెళ్ళి మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా నియోజకవర్గ కేంద్రమైనటువంటి కొండేపిలో భారీ స్థాయిలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.

# రైతులు పసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: ప్రస్తుత రబీ సీజన్ 2024-25 కు సంబంధించి పసల్ భీమా యోజన వాతావరణ బీమా యోజన ప్రయోజనం పొందుటకు తమ ప్రీమియం రుసుం చెల్లించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ డి ఏ ఆర్ విజయ్ బాబు అన్నారు. బుధవారం కారుమూరు గ్రామంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు తమ ప్రీమియం రుసుము కామన్ సర్వీస్ సెంటర్ రైతు సేవా కేంద్రాలు వద్ద సంప్రదించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో భీమా నమోదు చేసుకోవాలని కోరారు. మొక్కజొన్న ఎకరాకు 125 రూపాయలు, తెల్లజొన్న ఎకరాకు 38 రూపాయలు, పెసర పంటకు 36 రూపాయలు, మినుము పంటకు60 రూపాయలు, వేరుశనగకు 60 రూపాయలు చెల్లించి తగు రసీదు పొందాలని కోరారు. అదేవిధంగా రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేస్తారని తెలిపారు. వివరములకు రైతులు తమ సమీప రైతు సేవా కేంద్రాల వద్ద సంప్రదించాలని కోరారు. జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సయ్యద్ అక్తర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆర్ కె వి వై స్కీమ్లో భాగంగా రైతులు మొక్కజొన్న జొన్న పంటలకు తగు సూచనలు సలహాలను అందజేశారు.

## పంటలను పరిశీలించిన ఏవో రాధ



పామూరు, మేజర్‌న్యూస్: గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు సాగు చేసిన పంటలను మండల వ్యవసాయాధికారి కె.రాధ పరిశీలించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దాదిరెడ్డిపల్లి, పడమర కట్టకిందపల్లి గ్రామాలలో నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మెట్ట ప్రాంతాలలో సాగుచేసిన శనగ, మినిము, కంది పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కె.రాధ మాట్లాడుతూ మెట్ట ప్రాంతాలలో రైతులు సాగు చేసి శనగ పంట పది రోజులు గడుస్తుందని వర్షాలకు భూమిలో తేమశాతం ఆరి ఎండలు కాస్తే శనగ మొక్కలు చనిపోయే అవకాశం ఉందన్నారు. మినుము పంటలో కాయలు ముదురు దశలో ఉన్నాయన్నారు. కంది పూత దశలో ఉందన్నారు. వీటి నివారణకు పంటలలో నీరు నిలువ లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాల తాకిడికి పంటలకు తెగులు వచ్చే అవకాశం ఉందని తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మల్లికార్జున, కోటిరెడ్డి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రవిపాడు, హజరత్‌గూడెంలో పొలం పిలుస్తుంది



కంభం, మేజర్‌న్యూస్: మండలం రవిపాడు, హజరత్ గూడెం గ్రామాలలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తుంది అనే కార్యక్రమంలో ఉద్యాన అధికారి డి.శ్వేత, వ్యవసాయ అధికారి స్వరూప పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి.శ్వేత మాట్లాడుతూ రబీలో మిరప పంటకు ప్రభుత్వం దిగుబడి ఆధారిత పంటల బీమా అమలు చేస్తుందన్నారు. జిల్లాకు సంబంధించి ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పంటల భీమా అమలు చేస్తారు. పథకంలో ప్రీమియం అమౌంట్ 525 రూపాయలు రైతులు చెల్లించాల్సి ఉంటుంది పంట కోత ప్రయోగాలు నిర్వహించి దిగుబడి తగ్గినట్లు నిర్ధారణ అయితే రైతుకు బీమా లభిస్తుంది. ఎకరాకు గరిష్టంగా 1,05,000/రూపాయల వరకు చెల్లిస్తారు నమోదుకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందని రైతులకు తెలిపారు. కంభం ఉద్యాన శాఖ అధికారి శ్వేత కంభం గ్రామంలోని మిరప పంటను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు.

# గంజాయి, ఆల్కహాల్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



కంభం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం మండలం జంగంగుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆల్కహాల్, గంజాయి, బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన కంభం పోలీసులు. ఈ సందర్భంగా ఎస్సై నరసింహారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని, ఈజీ మనీ పేరిట విద్యార్థులకు డబ్బు ఆశచూపించి అనేక రకాలుగా మోసం చేస్తున్నారని ఇలాంటి సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని అందరూ చక్కగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని, అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, విద్యార్థినులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసువారికి తెలియజేయాలని, మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గోకులాల షెడ్డులను వెంటనే ప్రారంభించి గ్రౌండింగ్ చేయాలి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పశుపోషకులకు లబ్ధి చేకూర్చే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రవేశపెట్టిన గోకులాల షెడ్ల నిర్మాణాలు ప్రారంభించి గ్రౌండింగ్ చేయాలని డ్వామా ఏపీడి పాలేటి. వెంకటస్వామి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో సురేష్ బాబు అధ్యక్షతన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన గోకులాలు షెడ్లను వెంటనే ప్రారంభించి గ్రౌండింగ్ చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా, టార్గెట్ ప్రకారం మండలానికి కేటాయించిన ఫారం పాండ్‌లు, సోక్ పిట్‌లు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు కు సంబంధించిన అన్ని పనులు ను ప్రారంభించాలని తెలిపారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు అందరూ పిఆర్ఏఏ గ్రామసభలను నిర్వహించి, చెయ్యవలిసిన పనులు గుర్తించాలని తెలియజేశారు. సోషల్ ఆడిట్‌కి రికార్డులన్నీ సిద్ధం చేసుకోవాలని సూచించారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ లేకుండా, ఎటువంటి లోపాలు లేకుండా అవినీతి లేకుండా పనులు పూర్తిచేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో కే.వాసంతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గుంటూరు ఆర్‌డి హరికృష్ణను కలిసిన ఖాదర్‌వలి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గుంటూరు రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ వారిని ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమోహన్ ఆదేశాల మేరకు అసోసియేషన్ తరపున వై.కోటేశ్వరమ్మ మహిళా కార్యదర్శి, షేక్ టపా ఖాదర్ వలి వైస్ ప్రెసిడెంట్, కె.చెంచయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ, యమ్ మాల్యాద్రి, జాయింట్ సెక్రెటరి వారు మర్యాద పూర్వకంగా కలిసి రీజియన్‌లోని సిబ్బంది యొక్క పలు సమస్యలపై చర్చించారు. లాస్ట్ క్యాడర్ సిబ్బంది ప్రమోషన్స్ 2019లో ఇచ్చినారని మరలా ఇప్పటి వరకు ఇవ్వలేదని వివరించి ప్రమోషన్స్ జనవరి మొదటి వారంలో పూర్తి చేస్తానని ఆర్డి హామీ ఇచ్చారు.

## మాలధారణ స్వాములకు భోజన వితరణ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పామూరు రహదారిలోని అయ్యప్ప పీఠం నందు అయ్యప్పస్వామి, శివస్వామి, గోవిందస్వామి, ఆంజనేయస్వామి, భవానీమాత మాలధారణ స్వాములకు బుధవారం సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మిఠాయి వ్యాపారి షేక్ రహిమాన్ భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షదాత రహిమాన్‌ను దీక్షాస్వాములు పీఠం పట్టువస్త్రాలతో సత్కరించి మాలధారణ స్వాములకు భోజనవితరణ నిర్వహించిన బిక్షదాతలు అభినందనీ యులని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి



కంభం, మేజర్ న్యూస్: పట్ట ణంలోని జయశ్రీ సూపర్ మార్కెట్ వీధిలో ఓ శుభ కార్యంకు సప్లయర్ లైటింగ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కంభం మండలం చిన్న కంభం గ్రామానికి చెందిన కమల్ రాజ్ (20) అనే యువకుడు మృతి చెందాడు. ముందుగా విద్యుత్ షాక్‌కు గురైన కమల్ రాజ్ ను హుటాహుటిన స్నేహితులు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు అందించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. కమల్ రాజ్ వాళ్ళ తండ్రి గత ఏడు సంవత్సరాల నుండి పచ్చవాతంతో మంచాన పడ్డాడని ఇంటికి దిక్కు ఇతనే అవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఒకవైపు డిగ్రీ చదువుకుంటేనే మరోవైపు కుటుంబం కోసం కూలి పనులకు వెళ్తుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మున్సిపల్ ఆఫీస్‌లో లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలి టీలోని వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పాల్గొని 19వ వార్డ్ కౌన్సిలర్ దారం సుబ్బారావు నాగవేణి కేక్ కట్ చేసి డాక్టర్ లలిత్ సాగర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దర్శి మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. తదుపరి మున్సిపల్ సిబ్బందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దర్శి మున్సిపాలి టిలోని వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, దర్శి పట్టణం లోని వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ టిడిపి నాయకులు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బేతని లెప్రసీ కాలనీ బాపట్ల నందు లెప్ర సొసైటీ వారి ఆధ్వర్యంలో వరల్డ్ డిజబులిటీ డే నిర్వహించారు. సమస్త స్టేట్ కోడ్ ఆర్డినేటర్ రాధిక మాట్లాడుతూ వికలాంగులు అన్ని రంగాలలో ముందుంటరానీ వారు ఎవరికి తక్కువ కాదని ప్రభుత్వపరంగా వచ్చే అన్ని అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు. ఎల్లిపిసి వారి సహకారంతో కాలనీ వాసులందరికీ ప్లాస్టిక్ సెల్ఫ్ కేర్ మెటీరియల్స్ పంపిణీ చేశారు సంస్థ ప్రాజెక్ట్ అసోసియేట్స్ ఏ వహిద్ భాష మాట్లాడుతూ లెప్రసి సొసైటీ కుష్టు వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి చేస్తున్న కృషిని వివరించారు కాలనీ అడ్మినిస్ట్రేటర్ ఎస్ కె జావేద్ షరీఫ్ సొసైటీ ద్వారా తమ కాలనీ అల్సర్ పేషెంట్స్ కు ట్యూబ్స్, సెల్ఫ్ కేర్ కిట్స్ అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్టిడి కోఆర్డినేటర్ శాంతి ప్రియదర్శిని ప్రభుత్వ పథకాలను వివరించారు. నాగరాజ్ బేతని కాలనీ ఫిజియోథెరపిస్ట్ బి. యేసురత్నం ప్రెసిడెంట్ నటరాజు, గ్రామ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## భూమనపల్లిలో ఘనంగా లలిత్ సాగర్ పుట్టినరోజు వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని భూమనపల్లి గ్రామంలో మండల నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి అధ్యక్షతన విప్పర్ల శేషు ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లలిత సాగర్ పుట్టినరోజు వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం తాళ్ళురులో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి భర్త తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే తూర్పు గంగవరం గ్రామంలో తేజ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రం లో డిసెంబర్ 6 నుండి రెవిన్యూ సదస్సు నిర్వహించాలని ఆదేశాలు జారిచేయగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీ ఉత్తర్వులమేర తర్లుపాడు తహసీల్దార్ యూ.విజయ భాస్కర్ తర్లుపాడు మండలంలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6న కేతగుడిపి, బుడ్డపల్లి గ్రామంలో, 7న చెన్నారెడ్డి పల్లి, 9న తాడివారిపల్లి గ్రామ సచివాలయంలో, 10న మంగళకుంట పంచాయితీ కార్యాలయంలో కొత్తూరు, నాతనంపల్లి గ్రామం, 11న నాగేళ్లముడుపు పంచాయితీ సచివాలయంలో, 12న గొల్లపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్‌లో, 13న మీర్జపేట గ్రామ సచివాలయంలో, 16న రోలుగుంపాడు గ్రామంలో రామాలయం వద్ద, 17న రాగసముద్రం గ్రామం లో పంచాయతీ కార్యాలయం వద్ద, 18న కలుజువ్వాళపాడు సచివాలయం వద్ద, 19న మేకలవారి పల్లి గ్రామంలో రామాలయం వద్ద, 20న లక్ష్మక్క పల్లి, గంగ్లోపల్లి గ్రామ ప్రజలకు లక్ష్మక్క పల్లి గ్రామ రామాలయం వద్ద, 21న జంగంరెడ్డి పల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్ వద్ద, 23న ఓబయిపల్లి గ్రామంలో రామాలయం వద్ద, 24న కొండారెడ్డిపల్లి గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద, 26న జంగంరెడ్డి పల్లి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద, 27న తుమ్మలచెరువు గ్రామంలో సచివాలయం వద్ద, 28న కారుమానుపల్లి గ్రామంలో ఎంపీపీ స్కూల్ వద్ద, 30న పత్తెపురం గ్రామంలో ఎంపీపీ స్కూల్ వద్ద, 31న సీతానాగులవరం గ్రామంలో సచివాలయం వద్ద, జనవరి 2న సూరెపల్లి గ్రామంలో పంచాయితీ కార్యాలయం వద్ద, 3న గొరుగుంతలపాడు గ్రామంలో రామాలయం వద్ద, 4న గానుగపెంట గ్రామం లో సచివాలయం వద్ద, 6న పోతలపాడు గ్రామంలో సచివాలయం వద్ద, 7న కందల్లపల్లి గ్రామంలో రామాలయం వద్ద, 8న తర్లుపాడు గ్రామంలో చావిడి వద్ద ఈ రెవిన్యూ సదస్సును ప్రజలు, రైతులు,అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆటోను ఢీ కొట్టిన లారీ

## - 10 మందికి తీవ్ర గాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం



చీరాల, మేజర్‌న్యూస్: ఆటోను లారీ ఢీకొనడంతో 10 మందికి తీవ్రగాయాలైయిన సంఘటన బుధవారం బాపట్ల జిల్లా చిన్నగంజాం జాతీయరహదారిపై చోటుచేసుకుంది. వేటపాలెం నుండి ఓ రొయ్యల ఫ్యాక్టరీలో కూలీపనులు ముగించుకొని స్వగ్రామం చిన్నగంజాంకు ఆటోలో వెళ్ళు తుండగా గుర్తు తెలియని లారీ డీనడంతో ఒక్కసారిగా ఆటో బోల్తా పడటంతో ఆటోలో ప్రయాణిస్తున్న 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం క్షతగాత్రులను 108 లో చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వీరిలో షేక్ మస్తాన్ బి, పులిపాటి జ్యోతి, సుమలతల పరిస్థితి విషమం కావడంతో మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పటల్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖబడ్దార్ బంగ్లాదేశ్ : యార్లగడ్డ లక్ష్మీనారాయణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఖబడ్దార్ బంగ్లాదేశ్ అంటూ హెచ్చరిక జారీ చేశారు భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ.బంగ్లా హిందూ సురక్ష సమితి నిర్వహించిన నిరసన ర్యాలీ బాపట్ల పట్టణం పోలేరమ్మ గుడి వద్ద ప్రారంభమై బస్టాండ్ మీదగా చీలు రోడ్డు రామాలయం గుడి వరకు కొనసాగింది. చీలు రోడ్డు ప్రాంతం నందు మనోహరంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ నిరసన ర్యాలీ నందు ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై దాడులు నిర్వహిస్తూ అన్యాయం చేస్తున్నారని అక్కడి హిందువుల బ్రతుకు ప్రశ్నార్థకంగా మారిందని ఒక జాతి పైన మతం పైన జరుగు తున్న దాడి కాదని మానవత్వం ఉందా లేదా అని ప్రశ్నించు కోవాల్సిన సమయమని ఏ జీవిని కూడా హింసించే హక్కు ఎవరికీ లేదని అలాంటిది బంగ్లాదేశ్ లో హిందువులపై దాడిని ప్రశ్నించినందుకు అరెస్ట్ చేశారని కోర్టు నందు వాదిం చటానికి లాయర్ని పెట్టుకుంటే వారిని కూడా హింసిస్తు న్నారని భారతదేశం వెళ్లిపోదాం అని 63 మంది సాధువులు ప్రయత్నించగా వారిని కూడా నిర్బంధించారని ఈ సమయం లోనే ప్రపంచ దేశాల్లో ఉన్న హిందువులు హ్యూమన్ రైట్స్ కమిషన్ మానవ హక్కుల సంఘం అన్ని కూడా ఐక్యంగా నిలబడి బంగ్లాదేశ్ పై ఒత్తిడి తెస్తే కానీ హిందువులు ప్రశాంతంగా జీవించలేని పరిస్థితి కాబట్టి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి ఇది ఒక హెచ్చరిక. ఎవరైతే అరెస్ట్ చేశారు వారిని విడుదల చేయాలి. అక్కడ జీవించే హిందువులకి ప్రభుత్వమే భరోసా కల్పించాలని ఇది కేవలం హెచ్చరిక మాత్రమే అని భారత దేశంలో మొదలై ప్రపంచమంత ఉద్యమాన్ని వ్యాప్తి చెందడానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మా హెచ్చరికను పరిగణలోకి తీసుకొని బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులను కాపాడకపోతే ప్రపంచ చిత్రపటంలో బంగ్లాదేశ్ ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ సంఘాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సీఐ ఆర్ అహ్మద్ జానీ



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు బుధవారం బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ అహ్మద్ జాని రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించి తెలిపిన సూచనలు ఇలా ఉన్నాయి.ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి.డ్రైవింగ్ సమయంలో యూనిఫామ్ తప్పకుండ ధరించాలి.ఆటోలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ తప్పకుండ జిరాక్స్ కాపీలను ఉంచుకోవాలి.

**పరిమితికి మించి ప్రయాణికులను తీసికెళ్లరాదు.**

మద్యం సేవించి ఆటో లను నడుపరాదు.ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా వాహనాలను నిలుపరాదు.రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి.ఆటోలలో ప్రయాణించిన వ్యక్తుల ప్రవర్తన పై అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఎవరైన ఆకతాయిలు మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, వెంటపడి వేధిస్తున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ నేర నియంత్రణలో పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వాయిదా

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నిర్వహిం చదలిచిన అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతులు (దివ్యాంగులు) దినోత్సవం, పరిపాలన కారణాల వలన వాయిదా వేయడమైనది. కావున జిల్లాలోని దివ్యాంగులు అందరు వాయిదా విషయము గమనించాలని, తదుపరి వేడుకలు నిర్వహించే తేది, సమయం పత్రికా ముఖంగా తెలియజేస్తామని శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన తెలియజేశారు.

## 6 నుంచి రెవెన్యూ సదస్సులు



పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: పట్టణంలో దీర్ఘకాలిక భూస మస్యల్లు వివాదాల పరిష్కారానికి సదస్సులను సద్వి నియోగం చేసుకోవాలని దోర్నాల తాసిల్దార్ కిన్నెర శాంతి తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ఈనెల డిసెంబర్ 6 తేదీ నుంచి జరిగే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 6 నుండి జనవరి 7వ తేది వరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో సదస్సులను నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకున్నామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించి. ఆన్లైన్ చేస్తామని వివరించారు. గ్రామీణ పరిధిలో గ్రామాల వారిగా రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని ఓగూరు, మహాదేవపురం, పలుకూరు మరియు మోపాడు గ్రామాల లో ఫెంగల్ తుఫాన్ ప్రభావం వలన దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి అనసూయ, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఈ వెంకటేష్ పంటలను సందర్శించి పరిశీలించారు. శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం మినుము పంట పూత, పిందె దశలో ఉందని వర్షాల కారణంగా నీరు నిలబడకుండా కాలువలు తీసుకొని బయటకు పంపాలని కోరారు. చల్లని వాతావరణం వలన బూడిద తెగులు రాకుండా మైక్రో బుటానిల్ 1.0 గ్రామ్ ఒక లీటర్ నీటికి లేదా అమిస్టర్ టాప్ 0.5 మి. లీటర్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని, ఎల్లో మొజైక్ వైరస్ నివారణకు తెల్ల దోమ మందు అసెటమి ప్రైడ్ లేదా థయో మేథోక్జామ్ 0.2 గ్రామ్ మరియు వేప నూనె 5 మి. లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి అని , ఆకు మచ్చ తెగులు నివారణకు మాన్కోజెబ్ 2.5గ్రామ్ మరి యు సాఫ్ 2.5 గ్రామ్ ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని సూచిం చారు. కార్యక్రమంలో మూడు గ్రామ వ్యవసాయ సహాయ కులు కె శరత్ కుమార్, షేక్ నజీర్, ఐ.బ్రాహ్మణి, ఇ. రమణయ్య ప్రకృతి వ్యవసాయ అధికారి పి మాధవ మరియు రైతులు పాల్గొన్నారు.